నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
06 మంగళవారం, ఆగస్టు 2024 పేజీలు: 08

## జాతీయస్థాయికి పోరుమామిళ్ల క్రీడాకారులు ఎంపిక



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈనెల 2. 3 మరియు 4వ తేదీన బాలాజీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి 425 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోరుమామిళ్ల నుండి 25 మంది క్రీడాకారులు పాల్గొని ఐదు బంగారుపతకాలు, ఆరు కాంస్య పతకాలు సాధించారు. బంగారు పథకా లు సాధించిన క్రీడాకారులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా లో సెప్టెంబర్ 9,10, 11వ తేదీన జరుగు జాతీ యస్థాయి పోటీలలో పాల్గొంటారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ టోర్నమెంట్ నందు కోచ్‌లుగా సుభాష్, ఉస్మాన్లు పాల్గొన్నారు.సబ్ జూనియర్స్ విభాగంలో నదీష్, వెంకట కళ్యాణ్‌లో బంగారు పతకాలు, తస్విక వనమై,సుధీన్ కృష్ణ,ఫయుంభాష లు కాంస్య పతకాలు,క్యాడియట్ విభాగంలో అబ్దుల్ అజీజ్ ,లోక్షిత,చరణ్ లు బంగారు పతకాలు,సాహిత్య,నందు,లక్కీ లు కాంస్య పతకాలు సాధించినట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.

## కడప నగరంలో అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం మార్కింగ్ విజిట్



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్ :కడప నగరంలో సోమవారం అడిషనల్ కమిషనర్ కే రాకేష్ చంద్రం మార్నింగ్ విజిట్ చేశారు.బళ్లారి ఈ సందర్భంగా అయన మాచుపల్లి బస్టాండ్, ఓల్డ్ బస్టాండ్, జడ్పీ ఆఫీస్ మరియు మున్సిపల్ ఆఫీస్ వద్ద జరుగుతున్నటువంటి అన్నా క్యాంటీన్ నిర్మాణ పనులను సంబంధిత ఇంజనీర్ విభాగ అధికారులు, శానిటేషన్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. బళ్లారి రోడ్డు నందు పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతూ వారి యొక్క హాజరు పట్టికలను పరిశీలించారు అనంతరం ఉదయాన్నే మెయిన్ రోడ్స్ అంతయు కూడా శుభ్రం చేసుకుని అనంతరం వీధిలో నందు చెత్తను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. నగరం నందు ఎక్కడ కూడా చెత్త పాయింట్లు ఉండకుండా వాటికి కేటాయించిన సమయానికి శుభ్రం చేసుకునేలా చర్యలు తీసుకోవా ల్సిందిగా శానిటేషన్ విభాగ అధికారులకు ఆదేశించారు. అనంతరం మాచిపల్లి బస్టాండ్ వద్ద నూతనంగా నిర్మించినటువంటి ప్రారంభం అంతకు కూడా శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గ్రీనరీ కాపాడుకుంటూ రావాలని అక్కడ నాటినటువంటి చెట్ల యొక్క భాగోవులు చూసుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. అక్కడ ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చిన్నారులు ఆ యొక్క గోడలపై వెళ్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. ఓల్డ్ బస్టాండ్ వద్ద నిర్మిస్తున్నటువంటి అన్నా క్యాంటీన్ యొక్క నిర్మాణ పనులను పరిశీలిస్తూ జ్ఞానేత లోపాలు లేకుండా ఆ యొక్క నిర్మాణ పనులను పూర్తి చేయాలని వాటికి కేటాయించిన సమయానికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాల్సినదిగా ఇంజనీర్ విభాగ అధికారులకు ఎస్సీ రత్నాల రాజు గారికి ఆదేశించారు. జిల్లా పరిషత్ పరిసరాల నందు ఉన్నటువంటి అన్నా క్యాంటీన్ 8లో

## ప్రజా సమస్యల పరిష్కార వేదికపై వీడియో కాన్ఫరెన్స్



కడప కార్పొరేషన్ మేజర్ న్యూస్: కడప నగరంలో అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యలను పరిష్కరించే పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్జిదారుని నుంచి వచ్చినటువంటి సమస్యలను అధికారులు వారికి కేటాయించిన సమయానికి సమస్యలను న్యాయ పద్ధతిలో పరిష్కరించి నివేదికను సమర్పించవలసిందిగా శాఖాధిపతులకు ఆదేశించారు. భాగంగా నేడు మొత్తం 26 అర్జీలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇంజనీరింగ్ విభాగం యొక్క అర్జీలు 8, టౌన్ ప్లానింగ్ విభాగం అర్జీలు ఆరు, రెవెన్యూ విభాగం యొక్క అర్జీలు ఆరు వచ్చాయి. అలాగే హెల్త్ విభాగంఅర్జీలు మూడు, కడప తాసిల్దార్ విభాగం నుంచి అర్జీలు ఒకటి, హౌసింగ్ విభాగం యొక్క అర్జీలు రెండు వచ్చాయి. వచ్చినటువంటి అర్జీలను అన్నిటినీ కూడా సకాలంలో పరిష్కరించి ప్రజలకు, అర్జీదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా న్యాయ పద్ధతిలో ఆ సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులకు సూచించారు.

## రాష్ట్రానికి పూర్వ వైభవం తేవడానికి కలెక్టర్లు కృషి చేయాలి

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

### ముఖ్యమంత్రి దిశ నిర్దేశం మేరకు జిల్లా అధికారులందరూ కార్యాచరణను రూపొందించుకోవాలి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్






రాయచోటి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పూర్వ వైభవం తేవడానికి కలెక్టర్లు ఎక్కువ కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో కలెక్టర్ల సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం, అటవీ, మైనింగ్, నీటి వనరులు, పరిశ్రమలు, చేనేత, మౌలిక సదుపాయాలు , పెట్టుబడి, ఇంధనం, రోడ్లు మరియు భవనాలు, విద్య, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి, ఆరోగ్యం, మున్సిపల్ పరిపాలన, పంచాయితీ రాజ్, గృహ నిర్మాణం, పర్యాటకం, సమాచార సాంకేతికత, రెవెన్యూ, ఎక్సైజ్ తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సదస్సుకు వెలగపూడి సచివాలయంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మరియు అన్ని శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ.... సంక్షోభాన్ని కలెక్టర్లు అందరూ ఒక అవకాశం గా తీసుకోవాలని, ప్రభుత్వ విధానాల ద్వారా రాష్ట్ర మరియు జిల్లాల ఆదాయాన్ని పెంచాలన్నారు. ఈ కలెక్టర్ల సదస్సు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 2047 కల్లా భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్ అన్ని రంగాలలో మొదటి స్థానంలో 8లో

## గండి దేవస్థానంలో అవినీతిపై విచారణ జరిపించాలి

### సిఎం, దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తాం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, మాజీ ఛైర్మన్ రాజరావు



వేంపల్లె మేజర్ న్యూస్: : గండి క్షేత్రంలో జరుగుతున్న అవినీతి కార్యక్రమాలపై విచారణ జరిపించాలని వేంపల్లె మండల టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, గండి క్షేత్రం మాజీ చైర్మన్ వడ్లకుంట రాజారావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు గండిక్షేత్రం అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్యపై మండిపడ్డారు. శ్రావణమాస ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికల్లో ప్రోటోకాల్ పాటించకుండా ఆహ్వాన పత్రికను ముద్రణ చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి, సంబంధిత ఇతరుల ఫోటోలు ఆహ్వాన పత్రికల్లో లేకపోవడం బాధాకరమన్నారు. అందుకు బాధ్యులు అయినటువంటి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ప్రధాన అర్చకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే హారతి పళ్లెంలో డబ్బులు పడకుండా హుండీలో భక్తులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ఈఓగా పని చేసిన ముకుందారెడ్డి శాశ్వత నిత్యాన్నదానం కోసం రూ. 4 కోట్లు వరకు దాతల నుంచి వసూలు చేశారన్నారు. ఆ డబ్బులను బ్యాంకులో జమ చేయడం జరిగిందన్నారు. అయితే శ్రావణ మాసం ఉత్సవాల సందర్భంగా ఆ డబ్బులను దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు. ప్రస్తుతం ఉన్న ఈఓ వెంకట సుబ్బయ్యను తొలగించి మంచి అధికారిని నియమించాలన్నారు. దేవస్థానం తరపున తాయిత్తులు విక్రయాలు చేసుకోకుండా అర్చకులే తమ ఇంట్లో పెట్టుకుని విక్రయాలు చేస్తున్నట్లు ఆరోపించారు. దేవస్థానాన్ని సొంత ఆస్తిలా భావిస్తూ కోట్ల రూపాయలు సంపాదించారన్నారు. సంపాదించిన వాటిపై కూడా విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాపిరెడ్డి, మడక శ్రీను, వేమకుమార్, బ్రహ్మానందరెడ్డి, జగదీష్, శివ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పగలే వెలుగులు



తొండూరు మేజర్ న్యూస్ స్థానిక తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ఆవరణలో సోమవారం దీపాలు నిరంతరంగా వెలుగుతూనే ఉన్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు దీంతో విద్యుత్తు వృధా అవుతుంద్ని నియంత్రణ చేయక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అధిక ఖర్చులు భారం అవుతున్నాయ్ని ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై దీపాలు వెలుగులో ఆపివేశి విద్యుత్తును పొదుపు చేయగలరని స్థానిక రోగులు తెలుపుతున్నారు.

## మదనపల్లె తహసీల్దారుగా ఖాజాబీ బాధ్యతలు స్వీకరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నూతన తహసీల్దారుగా సోమవారం ఖాజాబీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే తహసిల్దారుకు పుష్పగుచ్ఛం అంద జేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించవద్దని సూచించారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలన్నారు.అదేవిధంగా అవినీతిని ప్రోత్సహించవద్దని,అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రైతులు,ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.

## ఇండియాకు రప్పించండి సార్.. దణ్ణం పెడతాను : మహిళ వేడుకోలు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: 'సౌదీలో ఉన్నాను. ఇక్కడ చాలా కష్టాలు పడు తున్నాను. దణ్ణం పెడతాను, నన్ను ఇండియాకు రప్పించండి సార్.. లేకుంటే చచ్చిపోతాను' అని సౌదీ నుంచి ఓ మహిళ కన్నీటి పర్వతమవుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో వైరల్ గా మారింది. వివరాల్లోకి వెళితే.. నిమ్మనపల్లె బోడిమల్ల గారిపల్లెకు చెందిన హాసన్ వల్లి భార్య హసీనా అని చెబు తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాల్సి ఉంది.

## కమలాపురం నూతన తాసిల్దారుగా బి .శివరామిరెడ్డి బాధ్యతలు



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండలం నూతన తాసిల్దారుగా బి శివరామిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈయన గతంలో కడపలో పనిచేస్తూ ఎన్నికల విధుల్లో భాగంగా అనంతరం జిల్లా బదిలీ అయ్యారు అక్కడి నుంచి జిల్లాకు వచ్చి కమలాపురం తాసిల్దారుగా నియమితులయ్యారు ఈ సందర్భంగా సోమవారం ఆయన బాధ్యత స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానన్నారు ఏవైనా సమస్యలుంటే నా వద్దకు వచ్చి తెలుపవచ్చునని సిబ్బంది సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు ఇక్కడ తాసిల్దార్ పని చేసిన సుబ్రహ్మణ్యం అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు ఈ కార్య క్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి



లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ సీజన్ వ్యాధుల పట్ల ప్రజలు అపరమతంగా ఉండాలని కోనం పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సిద్దయ్య పేర్కొన్నారు వ్యాధి నివారణలో భాగంగా సోమవారం కోనంపేటలో దోమలు నివారణ నివారణపై ఇళ్లల్లో పైరత్రం స్ప్రే చేయించారు. ఈ సందర్బంగా కోనంపేట మురికి కాలువల్లో బ్లీసింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భగా ఆయన మాట్లా డుతూ గ్రామలల్లో పారిశుద్యంపై అవగాహన పెంచుకోవలని మరుగుదోడ్లల్లో నీరును ఇష్టానుసారంగా బజారుల్లో వదలకుండా బాతురూ ఇంటి ఆవరణంలో ఇంకిడి గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జ్వరం ఇచ్చిన వెంటనే వెంటనే ఆసుపత్రికి వెల్లి రక్త పరీక్షలు చేయించకోవాలన్నారు. దోమలు నివారించుటకు దోమతెరలు, ఉపయోగించాలని, వర్షాకాలంలో నీరును కాచి తాగాలని ప్రజలకు సూచించారు. కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిది లోని గ్రామాలల్లో అన్ని ఇళ్లల్లో పైరత్రం స్ప్రే చేయిస్తామన్నారు. కార్యక్రమంలో సిహెచ్కి రవీంద్ర, సర్పంచు లక్ష్మినారాయణ, మలేరియా సబాయూనిట్ ఆఫీసర్ జయచంద్ర సూపర్వేజర్,రామ్, సరస్వతి,ఏఎన్ఎంలు, హేమలత, పాల్గొన్నారు.

## రితీష్ రెడ్డిని కలిసిన నల్లిపోగు నాగేశం



అట్లూరు, మేజర్ న్యూస్: ఎపీ విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం సోమవారం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు రితీష్ రెడ్డి నీ నాగేశం విఆర్ఏల సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆయన కోరారు సమస్యలను విన్న రితీష్ రెడ్డి సానుకూలంగా స్పందించి సీఎం చంద్రబాబు నాయుడు, ఐటి మినిస్టర్ నారా లోకేష్ దృష్టికి వీఆర్ఏల సమస్యలను తీసుకు వెళ్తానని నాగేశం కు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏపీ విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల నాగసుబ్బయ్య యాదవ్. రాష్ట్ర నాయకులు గుర్రాల హరికృష్ణ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అల్లం వెంకటసుబ్బయ్య , టిడిపి యువనాయకుడు కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్‌గా బాధ్యతలు



కాశినాయన మేజర్ న్యూస్ : కాశినాయన మండల తహసీల్దార్‌గా బాల నరసింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొండూర్ మండలం నుండి బదిలీపై కాశినాయనకి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## నిమ్మనపల్లె తహశీల్దారుగా ధనుంజయులు బాధ్యతలు



నిమ్మనపల్లె మేజర్ న్యూస్: నిమ్మనపల్లె తహశీల్దారుగా ధనుం జయలు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ డీటీగా పనిచేస్తున్న తపస్విని తహసీల్దా రుగా కొనసా గారు. ప్రభుత్వ ఆదేశాలతో నిమ్మనపల్లి రెగ్యులర్ తహసీల్దారుగా ధనుంజయులు బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని రైతులు భూసమస్యలపై తనను నేరుగా సంప్రదించాలని తెలిపారు. ప్రతి సోమవారం మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వినతులు స్వీకరించి పరిష్కారం చేస్తామన్నారు.

## పురుగుల మందు తాగి రైతు మృతి



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని ఇప్పట్ల గ్రామ సమీపాన ఉన్న అయ్యవారి తోటలో నివసిస్తున్న కేతిరెడ్డి ఓబుల్ రెడ్డి( 64) ఆయన బోన్ క్యాన్సర్‌తో బాధపడుతూ చూపించుకునేందుకు డబ్బులు లేక డబ్బులు ఎక్కువ అవుతాయని బాధపడుతూ పంటలలో ఆదాయం రాక చూపించు కొనేందుకు డబ్బులు లేక గత కొన్ని రోజులుగా బాధపడుతూ ఆయన శనివారం రాత్రి ఆయన చనిపోవాలని ప్రొపెక్స్ అనే పురుగుల మందు త్రాగాడు పులివెందుల ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 4-00 గంటలకు ఆయన చనిపోయినట్టు వారి కొడుకు తెలిపారు. కేతిరెడ్డి ఓబుల్ రెడ్డికి భార్య ముగ్గురు కుమార్తెలకు పెళ్లి అయినట్టు తెలిపారు. కుమారుడు నారాయణరెడ్డి తెలిపారు.విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేశామన్నారు.

## ఈ క్రాప్ పంట నమోదు తప్పనిసరి



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని అన్ని గ్రామాల రైతులకు లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్ ఈ ఖరీఫ్ 2024లో సాగు చేసిన ప్రతి పంటనుకు సంబంధించి పంట నమోదు చేసుకోవాలని రైతులకు మండల వ్యవసాయధి కారి రమేష్ తెలిపారు. సోమవారం లింగాల మండలంలోని లింగాల గ్రామంలో జరుగుతున్న ఈ పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులైవుతారని ఆయన రైతులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది విక్టోరియా రాణి రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోగా ఈశ్వరయ్య బాధ్యతలు చేపట్టారు



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండల నూతన తాసిల్దారుగా తుమ్మా ది ఈశ్వరయ్య సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఎన్నికల అనంతరం బదిలీపై అనంతపురం జిల్లా నుండి కడప జిల్లాకు వచ్చారని అన్నారు. వీరు గతంలో తాసిల్దారుగా 2012 నుండి వివిధ మండలాల్లో విధు లు నిర్వహించామన్నారు. పులివెందుల రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో తొలి డివిజనల్ అధికారిగా (డిఏఓ)గా విధులు నిర్వహించామన్నారు. ఎమ్మార్వో ఈశ్వరయ్య మాట్లాడుతూ లింగాల మండలంలో అన్ని గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. రెవిన్యూ సిబ్బందిని రైతులకు అందుబాటులో ఉండేలా చూస్తానని ఆయన అన్నారు. ప్రజలకు రెవిన్యూ పరంగా ఏ విధమైన అవసరం ఉన్న లింగాల ఎమ్మార్వో ఆఫీస్‌లో అందు బాటులో ఉంటానని ఎమ్మార్వో ఈశ్వరయ్య తెలిపారు.

## ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు ర్యాలీ



రాజంపేట ,మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం మందరం అప్పారావు గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా గర్భవతులు బాలింతలకు తల్లి పాలు ప్రాము ఖ్యత గురించి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని బిడ్డ పుట్టిన వెంటనే అరగంట తర్వాత బిడ్డకు ముర్రుపాలు త్రాగించాలని ముర్రిపాలు తాగించడం వలన తల్లులకు నిమోనియా డయేరి యా నివారణ రొమ్ము క్యాన్సర్ గర్భ క్యాన్సర్ రాకుండా తల్లులకు అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మందర పంచాయతీ. అప్పా రాజు పేట పంచాయతీ అంగన్వాడీ. టీచర్లు. సూపర్‌వేజర్ల పార్వతమ్మ. శంకరమ్మ. రాణమ్మ. హెల్త్ సిబ్బంది తల్లులు పాల్గొన్నారు.

## ప్రధాన మురికి కాలువల పూడికతీయు పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : స్థానిక పురపాలక కార్యాలయం నందు సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ప్రధాన మురికి కాలువల పూడికతీయు పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన మురికి కాలువల పూడికతీయు పనులను ప్రారంభించుటకు పారిశుధ్య, ఇంజనీరు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పట్టణంలో అక్రమ కట్టడాలు, పలు అభివృద్ధి పనులపై కమిషనరు ఇంజనీరు అధికారులతో కలసి చర్చించారు. కొర్రపాడు రోడ్డులో మునిసిపాలిటీ పెట్రోల్ బంక్ ప్రక్కన నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని ఏవిధంగా మన్నికలోకి తీసుకురావాలని సూచించారు. ఇంటి పన్నులు జనన మరణ ధృవీకరణ పత్రాల కోసం వచ్చే ప్రజల నుండి లంచాలుగా ఎలాంటి డబ్బును తీసుకోరాదని వివరించారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలపై అవగాహన



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోములవారి పల్లె పంచాయతీ పరిధిలోని సుబ్బారావు కొట్టాల పెన్నానగర్ ఈశ్వర రెడ్డి నగర్ నందు ప్రపంచ తల్లిపాల వారోత్స వాల పై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు . తల్లి పాల ప్రా ముఖ్యత, తల్లి పాలు అమృతం వంటివని , టీకాలాగా పనిచేయడం జరుగుతుందని తల్లి,బిడ్డ కు పుట్టిన గంటపాలు లోపల పాలు త్రాగించాలని తల్లి పాలు బిడ్డకు ఆరునెలల వరకు త్రాగించి చాలని బిడ్డకు ఎలాంటి అంటువ్యాధులు, వాంతులు విరేచనాలు, నిమోనియా లాంటి వ్యాధులు రాకుండా తల్లి పాలు కాపాడుతాయని తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ గర్భాశ య క్యాన్సర్ రావని సీ హె చ్ ఓ కృష్ణమ్మ హెల్త్ సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ సి హెచ్ ఓ లు నరసింహ శిరీష హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య ఏ యన్ ఎం లు దీప్తి ఉమారాణి అంగన్వాడీ టీచర్స్ షర్మిల ఇందిర, ఆయా ప్రమీల ఆశా కార్యకర్తలు పోలమ్మ మేరీ అనురాధ వరలక్ష్మి భాగ్యమ్మ శివజ్యోతి , అంగన్వాడీ విద్యార్థులు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కోర్టులో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లె మండలంలో సిటియం స్పిన్నింగ్ మిల్ కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించిన అనంతరం యంత్ర పరికరాలు తరలించాలని మదనపల్లి స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ కోశాదికారి వెంకటరమణా రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 2014 ఫిబ్రవరి 28 సిటియం స్పిన్నింగ్ మిల్ మూత పడిందన్నారు.అప్పటి నుండి నేటి వరకు పదకొండేళ్లపాటు తమకు రావలసిన గ్రాట్యూటి కోసం పోరాడటం జరిగిందని తెలిపారు.అయితే ఆన్ లైన్ వేలం ద్వారా గిరిధర్ రెడ్డి మిల్‌ను కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. అయితే కార్మికులు సుదీర్ఘ పోరాటాన్ని గుర్తించి కార్మికులకు మానవతా దృక్పథంతో 2.19 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని,అలాగే యూని యన్ ఖర్చులకుగాను 25 లక్షలు ఇస్తామని ప్రకటించారని తెలిపారు.ఈ మొత్తం నగదు రూపంలో అందించాలని కోరగా అలాగె అని చెప్పి,అప్పటి కార్మిక నాయకుడు ప్రత్యర్థి యూనియన్తో చేతులు కలిపి చెక్కులు ఎన్నికలకు ముందు ఇచ్చి అందరి వద్ద సంతకాలు చేపించుకొని మినిట్స్ లో రాసుకొవ డం జరిగిందని ఆరోపించారు. అయితే మిల్ నుండి బయటకు యంత్రాలు తరలిస్తుండటంతో దాన్ని ప్రశ్నిస్తే చెక్కులు తీసుకొన్న సమయంలో చేసిన సంతకాలు ద్వారా బ్యాంకును, కోర్టును తప్పు దారి పట్టిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రెసిడెంట్ జె.వి.నరసింహ మూర్తి,వైస్ ప్రెసిడెంట్స్ యం.పి.అశోక్, వై.రాజారెడ్డి,జనరల్ సెక్రటరీ బి.మాధవ రెడ్డి,జాయింట్ సెక్రటరీలు రెడ్డెప్ప రెడ్డి,ఇ.శివారెడ్డి,కె.వెంకటరత్నం,ఆర్గనైజింగ్ సెక్రటరీస్ యం.రఘురాం రెడ్డి, వి.నాగరాజు,కోశాధికారి యం.వి.రమణారెడ్డి పాల్గొన్నారు.

## డీఎస్పీని కలిసిన పలు రాజకీయ పార్టీల నాయకులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నూతన డిఎస్పీగా ఇటీవల దర్బార్ కొండయ్య నాయుడు బాధ్యతలు స్వీకరించిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో సోమవారం బిజెపి నాయకులు బండి ఆనంద్,మధుసూదన్ రెడ్డి, గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్,టిడిపి నాయకులు జెసిబి మధుసూదన్ రెడ్డి, గుడ్ విల్ విద్యార్థులు రెడ్డిశేఖర్,ద్వారక,రెడ్డి కుమార్, గోవర్ధన్ తదితరులు డిఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగు చ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ మదనపల్లి పట్టణంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరి సహకా రం అవసరమన్నారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్క రికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మదనపల్లి డిఎస్పీగా కొండయ్య నాయుడు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారన్నారు. డివిజనులో నేరాల నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణ కు ఆయన చూపుతారని ధీమా వ్యక్తం చేశారు.

## మా భూములు కబ్జా చేందుకు కుట్రలు

### అధికారులకు మొరపెట్టుకున్న రైతులు



కడప అర్బన్ మేజర్ న్యూస్: తమ భూములు కబ్జా చేసేందుకు కొంత మంది తమ దాయాదులు కుట్ర పన్నుతూ దౌర్జన్యం చేసు న్నారని బి మఠం మండలం సుందరయ్య కాలనీకి చెందిన పెసల మల్లికార్జున రెడ్డి,పెసల జయరామి రెడ్డి లు ఆవేదన వ్యక్తంచేశారు సోమవారం నగరంలోని స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు తమకు వారసత్వంగా సంక్రమించిన భూములు వివిధ సర్వే నెంబర్లలో 9 ఎకరాల 20 సెంట్లు ఉందని చెప్పారు ఇంటి పేర్లు, వ్యక్తుల పేర్లు ఒకటే కావడం వల్ల తాము సాగుచేస్తున్న భూముల్లో ఉన్న కొబ్బరి చెట్లను నరికి,వరి పైరు ను కూడా నాశనం చేశారని వాపోయారు దీనిపై స్థానిక ఎమ్మార్వో, పోలీసులకి పిర్యాదు చేసిన ఫలితం లేదని చెప్పారు కావున కలెక్టర్, ఎస్పీ లు స్పందించి భూములపై విచారణ జరిపించి న్యాయం చేయాలని వేడుకున్నారు

## 280 నాటు సారాయి ప్యాకెట్లు పట్టివేత



మైలవరం మేజర్ న్యూస్ మండల పరిధిలోని పెద్ద కోమెర్ల గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయం దగ్గరలో పెద్ద కోమెర్ల గ్రామానికి చెందిన, సల్లా ఇస్సాక్ వయస్సు 43 సంవత్సరాలు తండ్రి ఏసుదాసు అను అతను ప్రభుత్వం నిషేధించిన నాటు సారాయిని ప్యాకెట్లలో (280 నాటు సారాయి ప్యాకెట్స్ లు )అక్రమంగా అమ్ముకుంటూ, అదే సమయంలో నంద్యాల జిల్లా అవుకు మండలం కొండ నాయిని పల్లె గ్రామం నుండి వెంకటేష్ నాయక్ అనే అతను నాటు సారాయిని చాకలి మల్లేష్ అను అతనితో 720 నాటు సారాయి ప్యాకెట్లు సరుకును సల్లా ఇస్సాకుకు ఇవ్వగా ఈ ఇరువురిని సల్లా ఇస్సాకును మరియు చాకలి మహేష్ ను రావడిన సమాచారం మేరకు04-08-2024 వ సాయంత్రం 5:30 గంటల సమయంలో తల మంచి పట్నం స్టేషన్ ఎస్ఐ పి. హనుమంతు వారిని అరెస్టు చేసి తేది 05-08-2024 జమ్మలమడుగు కోర్టు అందులో హాజరపరిచి జుడిసియల్ కట్టడికి తరలించడమైనది.

## జాతీయ మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాలు




ప్రొద్దుటూరు రూరల్ మేజర్ న్యూస్ మానసిక ఆరోగ్య అవగా హన దినోత్సవం సందర్భంగా ప్రజాలందరూ మానసిక ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ కవితా ప్రసన్న పాల్గొన్నారు. స్థానిక జిల్లా వైద్యశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ కవితా ప్రసన్న మాట్లాడుతూ మానసికంగా ఇబ్బంది పడేవారిని గుర్తించి ఎప్పటికప్పుడు వారి అరోగ్య పరిస్థితులు గమనిస్తూ వారిని మానసిక వైద్యులు దగ్గర చికిత్స చేయిం చాలన్నారు. ఒక వ్యక్తి తనలో తాను మాట్లాడుతూ, ఏకాగ్రతలో ఆకస్మిక మార్పులు, స్పష్టంగా ఆలోచించడంలోను రోజూ వారి కార్యకలాపాలు చేయడంలో ఇబ్బంది, పునరాలోచనలు అహేతుకమైన ఆలోచనలు, కోపం, భయం, బాధ, విచారం మొదలగు భావాలు నిరంతరంగా ఉండుట ఎవరి తోనూ కలవక పోవడం, మొబైల్ చూడటం వలన పిల్లలలో వచ్చే శారీరక, మానసిక రుగ్మతల గురుంచి వివరించారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించాలన్నారు. మానసిక ఆరోగ్యం కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం వారు ప్రజల కోసం 14416 లేదా 1800-89-14416 అనే నెంబర్‌కి కాల్ చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా సమగ్ర డిజిటల్ మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ సంరక్షణ సేవలు లభిస్తాయి అని ప్రొద్దుటూరు జిల్లా ప్రభు త్వ వైద్యశాలలో ఓపి నెంబర్ 06న మానసిక వైద్య సేవలు కౌన్సి లింగ్ అం దుబాటులో ఉన్నాయని అని తెలిపారు. కార్యక్రమంలో క్లినికల్ సైకాలాజిస్ట్ రాధిక సైక్రియాట్రిక్ సోషల్ వర్కర్స్ పి.భాస్కర్ , సుమన్ బాబు, పాల్గొన్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



యర్రగుంట్ల మేజర్ న్యూస్ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు వారం సందర్భంగా సోమవారం మిర్చి గ్రామం లోని అంగన్వాడి కేంద్రమందు హెల్త్ ఎడ్యుకేటర్ నాగముణి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు, పుట్టిన బిడ్డకు ముర్రుపాలు స్థాపించాలని, మురుపాలలో పోషక విలువలు ఎక్కువగా ఉండి బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి కలగజేస్తుందని, ప్రతి తల్లి ఆరు నెలల వరకు తప్పక స్థాపించాలని తెలిపారు. ఈ విధంగా రెండు సంవత్సరాల వరకు స్థాపించడం వల్ల గర్భం రాకుండా బిడ్డకు బిడ్డకు ఎడమ పాటించవచ్చని, ముఖ్యంగా అతిసరవ్యాధి శ్వాస కోస వ్యాధులు నివారించవచ్చునని, తల్లులకు రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ నివారించుకోవచ్చునని తెలియజేశారు. తల్లిపాలు బిడ్డకు అమృతం అని,త్వరగా జీర్ణం అవుతుందని, పూత పాలు తాగించడం వల్ల తగ్గుతుందని, సాధ్యమైనంతవరకు పోతపాలు మానుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశీర్వాదమ్మ, సిబ్బంది భువనేశ్వరి, నారాయణమ్మ,శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు తహసిల్దార్‌ను సన్మానించిన దళిత వేదిక ప్రతినిధులు




బద్వేలు మేజర్ న్యూస్: బద్వేలు రెవిన్యూ డివిజన్ కేంద్రమైన బద్వేలు మండల తహసిల్దార్ గా నూతనంగా భాధ్యతలు చేపట్టిన ఉదయ భాస్కర్ రాజును మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు చిన్న ఓబిగాండ్ల ఓబయ్య, దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి ఒద్దెపోగు యోహాను యువ నాయకుడు విద్యాసాగర్ సోమవారం ఉదయం బద్వేల్ మండల రెవెన్యూ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక ప్రతినిధులు మండల తహశీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు ను శాలువ పూల మాలలతోఘనంగా సత్కించారు. ఇటీవల బద్వేలు మండల తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన శుభ వేళ సందర్భంగా ఆయనకు దైవ ఆశీస్సులతో మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ అభినందనలు తెలిపారు.

# ఆరోగ్య ప్రదాత...అంజీరా పండు

**- సేంద్రీయ పద్దతిలో ఆంజీరా పంట - కామనూరులో 22 ఎకరాల్లో పంట సాగు**

**- ఎమ్మెల్యే వరద సోదరుడు రాఘవ రెడ్డి రైతు - అంతా ప్రకృతి వ్యవసాయ పద్దతి**





ప్రొద్దుటూరు,మేజర్ న్యూస్ ఆయన సోదరులు నంద్యాల వరద రాజుల రెడ్డి ప్రొద్దుటూరు నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యే ఆయన సైతం ప్రొద్దుటూరు మండల అధ్యక్షులుగా ఒక దఫా పని చేశారు.అయితే ఆయనకు రాజకీయాల కంటే వ్యవసాయం అంటే మక్కువ ఎక్కువ.ఆయనది మొదటినుంచీ వ్యవసాయ కుటుంబం. కుటుంబసభ్యుల సమిష్టి వ్యయసాయానికి ఆయన అండ దండగా వ్యవసాయం,గోసంరక్షణ ద్వారా ప్రశాంత జీవితం గడుపుతున్నారు.ఆయనే నంద్యాల రాఘవ రెడ్డి ఆయనకు ప్రకృతి వ్యవసాయ పద్ధతి చాలా ఇష్టం. పంటలకు సేంద్రీయ ఎరువులు వాడతారు. పశువుల ఎరువు తయారు చేయించి,అందులో జీవామృతం కలిపి చేసే ఆయన రకం వ్యవసాయం అరుదు. కడప జిల్లాలో భారీ స్థాయిలో చేస్తున్న వ్యక్తి ఆయన ఒక్కరే. నూతన వంగడాలు పండించడంలో ఆయనది అందే వేసిన చేయి. నూతనం కాకపోయినా కడప జిల్లాకు నూతన పంట అయిన 'అంజీర ' పంటను ఆయన 22 ఎకరాల్లో పండిస్తున్నారు. ఆంజీర పండ్లు మనిషి ఆరోగ్యానికి చాలా బాగా పనిచేస్తాయి...షుగర్,ఇమ్యూనిటి, రక్తహీనత ఇలా అనేక రోగాలకు ఈ అంజూరి పండ్లు చాలా బాగా పనిచేస్తాయి.ఇలాంటి అంజూరి పంటను ఎక్కువగా తెలంగాణలో పండించేవారు.అనంతరం కొంతమేరకు అనంతపురం జిల్లాలో చిన్నచిన్న కమతాల్లో పండించేవారు.అయితే ఈ పంటను కడప జిల్లా వాసులకు 22 ఎకరాల్లో పండించిన ఘనత మాత్రం నంద్యాల రాఘవ రెడ్డిదే. అంజూరి పండ్ల విశిష్టత పై ఆయన చెప్పిన మాటల్లో.....వైవిధ్యమైన విధానం లో పంటలు పండించాలని భావించి ఈ పంట పండిస్తున్నాను.ఈ పంటలో నాలుగు రకాల వెరైటీ లు ఉన్నా డయానా అంజీరా ప్రధాన స్థానంలో ఉంది.అంజీ రా పండు డ్రై చేయడం వల్ల నెలల తరబడి నిలువ వుంచుకోవచ్చు. ఈ పంటను నాలుగు రకాలుగా సైజులు పండించ వచ్చు. ఈ పంటను రెడ్ సాయిల్...సాండి సాయిల్ లో చేయవచ్చు.మెట్ట ప్రాంతాల్లో ఉండే ఒంద్రు పొలాల్లో చేయవచ్చు. చెట్టు నుంచి చెట్టుకు ఎనిమిది అడుగుల దూరం వుంచి,ఉత్తర,దక్షిణాలుగా పంటను పండించాలి.పంట నాలుగునెలల్లో వస్తుంది.ఒక ఎకరాకు తొలుత యాభై వేలు అవుతుంది.డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వ సబ్సిడీ ఇస్తుంది.మార్జిన్ మనీ కడితే ప్రభుత్వ ఉద్యోగులే పొలాల్లోకి వచ్చి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తారు.హార్టీ కల్చర్ ద్వారా సబ్సిడీ ఇస్తుంది.నర్సరీ నుంచి మొక్కలు తెచ్చుకుంటే ప్రభుత్వం మొక్కలకు సబ్సిడీ ఇస్తుంది..మూడు సంవత్సరాలు వ్యవసాయానికి సబ్సిడీ ఇస్తుంది. జూన్,జూలై నెల నుంచి పంట మొదలు పెట్టవచ్చు. పాలీ హౌస్ ద్వారాకాని ప్రాసెస్ యూనిట్ల (యంత్రాల) ద్వారా పండ్లను డ్రై చేయవచ్చు.అంజూరి పంట ఎండకు బాగా తయారు అవుతాయి.నీళ్ళు,కలుపు తీయడం లాంటి మెయింటేనెన్స్ అవసరం.ఎక్కువ మంది కూలీలు అవసరం ఉండదు.పంటను ఉదయం పూట తీస్తాం. మళ్లీ సాయంత్రం చల్లబడిన తరువాత తీయవచ్చు.పంటను ఎప్పటికప్పుడు ప్రాసెస్ యూనిట్లకు పంపి డ్రై చేయిస్తాం. పంటకు తెగులు ఇబ్బంది వుండదు.దాసరి పురుగు పట్టినా అది వర్షాకాలం వస్తుంది.అప్పుడు పంట వుండదు అంతేకాకుండా ఆ పురుగు చాలా సున్నితంగా ఉంటుంది కాబట్టి అది సమస్యగా మారదు.పచ్చి పండు అయినా వ్యాపారం చేసుకోవచ్చు..అయితే పండు ఎక్కువ రోజులు నిలువ వుండదు కాబట్టి డ్రై చేయిస్తే ఎక్కువ కాలం నిల్వ ఉంటాయి. ఈ పంటకు మార్కెటింగ్ చాలా ఉంది.అనుభవం ఉన్న రైతులను కలసి వాళ్ళ సలహా ద్వారా మార్కెటింగ్ చేసుకోవచ్చు.హెూల్ సేల్ మార్కెట్ చెన్నై,హైదరాబాద్, పూణే,బెంగుళూరు,ముంబాయ్ లో ఎంత అయినా అమ్ముకోవచ్చు.అయితే వచ్చే ఆదాయం తగ్గుతుంది.వ్యవసాయదారులకు ఎంత ఖర్చు వస్తుందో అంతకు పదిరెట్లు ఆదాయం వస్తుంది. నూతనంగా వ్యవసాయం చేయాలనుకునే యువత కు ఈ పంట ఉద్యోగాలలో వచ్చే ఆదాయం కంటే ఎక్కువ ఇస్తుంది.స్వతంత్ర ప్రతిపత్తి ఇస్తుంది అన్నారు.

## రాయచోటి తహసీల్దారుగా పుల్లారెడ్డి



రాయచోటి, మేజర్న్యూస్: అన్నమయ్య జిల్లా రాయచోటి మండల తహసీ ల్దారుగా పుల్లారెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో ఓబులవారిపల్లె తహసీల్దారుగా పనిచేస్తూ ఎన్నికల విధుల్లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా లో పని చేశారు. ఎన్నికల తర్వాత రాయచోటి తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రామాంజనేయులు తహసీల్దారు పుల్లారెడ్డికు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రశాంతి తహసీల్దారుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా రెవెన్యూ సిబ్బంది కూడా తహసీల్దారుకు శుఖాకాంక్షలు తెలిపారు. ఈ సదర్భంగా తహసీల్దా రు పుల్లారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది కూడా కార్యా లయానికి వచ్చిన ప్రజలను ప్రేమతో పలుకరిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు.

## రేషన్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప ఐటిఐ సర్కిల్ న్యూస్: కడప నగరంలోని 10 వ డివిజన్ లో సావిత్రమ్మ హాస్పిటల్ దగ్గరలో ఉన్నటువంటి మజీద్ వద్ద నూతన రేషన్ షాప్ ను కడప ఎమ్మెల్యే మాదవి రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ వినియోగదారులకు నాణ్యమైన సరుకులను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తూకాలు సక్రమంగా ఉండాలని రేషన్ డీలర్లను ఆమె ఆదేశించారు.

## రాయలసీమ సమస్యలపై దృష్టి పెట్టండి

**డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



వేంపల్లె,మేజర్న్యూస్: రతనాల సీమగా పేరుగాంచిన రాయలసీమ, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా రాళ్ల సీమగా మారిందని, రాయలసీమ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి పెట్టాలని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కోరారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో సెక్షన్ 46 ప్రకారం రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద కేంద్రం రూ. 24.350 కోట్లు నిధులు ఇవ్వాలన్నారు. కానీ ఇప్పటి వరకు కేవలం రూ. 1050 కోట్లు మాత్రమే ఇచ్చినట్లు తెలిపారు. సీమవాసి అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు మిగిలిన నిధులు తెప్పించి సీమను అభివృద్ధి చేయాలన్నారు. అలాగే అన్ని హంగులు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాలేదని, ఇప్పటికైనా షెడ్యూల్ 13 ప్రకారం కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిఎం చంద్రబాబు దృష్టి సారించాలని కోరారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు రెండింటిలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వనందున కడప-రాయచోటి-మదనపల్లి-బెంగళూరు కొత్త రైలు మార్గం బ్రాడ్గేజ్ పనులు నిలిచాయని, మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేసి పనులు పునః ప్రారంభించాలన్నారు. రాయలసీమకు ప్రాణధారమైన తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఎగువ రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# శ్రావణం... పరమ పవిత్ర మాసం

కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: హిందూ బంధువులందరూ శ్రావణ మాసాన్ని పరమ పవిత్ర మాసం గా భావిస్తారు. నెల రోజులపాటు గుళ్ళు గోపురాల వైపే దృష్టి సారిస్తారు. ఒక రకంగా చెప్పాలంటే చాలామంది మాంసాహారం కూడా ముట్టరు. ఈ మాసం పొడుగునా ఆలయాలకు వెళ్లి సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. శుభ కార్యక్రమాలన్నీ కూడా ఇదే నెలలో ప్రారంభమవుతాయి. ప్రాచీన కాలము నుంచి కూడా శ్రావణ మాసానికి ప్రత్యేక చరిత్ర ఉంది. అత్యంత పరమ పవిత్రంగా భావించే మాసాలలో శ్రావణమాసం ఒకటి. ముఖ్యంగా మహిళలు శ్రావణమాసానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తారు. నెలరోజు పాటు ప్రత్యేక పూజలు, నోములు నోయడం శ్రావణమాసం పవిత్రతకు అద్దం పడుతుంది. అంతే కాదు చాలామంది మాంసాహారం వదిలి శాఖాహారం వైపు మొగ్గు చూపుతారు. ఇదే మాసంలో వరలక్ష్మీ వ్రతం, నాగుల చవితి వంటి పర్వదినాలు కూడా వస్తాయి. హైందవ సంప్రదాయంలో వచ్చే ప్రతి పండుగ మానవాళి మనుగడకు దోహద పడుతుంది. ఇదే మాసంలో వాతావరణం నెలకొనడంతో ప్రకృతి రమణీయత కూడా చూడముచ్చటగా ఉంటుంది. శ్రావణమాసంలో వచ్చే పర్వదినాల గురించి అవలోకనం చేసుకుందాం.

**వరలక్ష్మీ వ్రతం:**

శ్రావణమాసంలో వచ్చే రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం జరుపుకుంటారు. వరలక్ష్మీ వ్రతం ప్రధానంగా వివాహిత స్త్రీలు( సుమంగళి) వారి స్వంత శ్రేయస్సు కోసం, వారి కుటుంబ ఆరోగ్యం కోసం దీర్ఘాయువుతో దీవించమని అమ్మవారిని వేడుకుంటారు. వరలక్ష్మి దేవిని ఆరాధించడం అష్టలక్ష్మిని పూజించడంతో సమానమని భక్తులు నమ్ముతారు. సంపద దేవత అయిన లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడానికి హిందూ ఆచారం ప్రకారము వరలక్ష్మీ వరాలను ఇచ్చే లక్ష్మీ స్వరూపమని భావిస్తారు శ్రావణమాసంలో పున్నమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి దేవి వ్రతం ఆచరిస్తారు. ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆపదల నుంచి గట్టెక్కించాలని, కరోనా వంటి విపత్తులు దరిదాపుల్లోకి కూడా రాకుండా చూడాలని అమ్మవారిని వేడుకుంటారు.

**నాగుల చవితి విశిష్టత**



శ్రావణమాసంలోనే నాగుల చవితి పర్వదినం వస్తుంది. ఈ పర్వదినం రోజున మహిళలు ఉపవాస దీక్ష పాటిస్తారు. పండుగ రోజున పుట్ట వద్దకు వెళ్లి పాలు పోసి ఉపవాస దీక్షలు విరమించడం నాగుల చవితి ప్రత్యేకత. ఈ మాసంలో పిండి వంటకాలను ఆరగించడం ప్రత్యేకతను చాటుతుంది.

**ఆంజనేయ స్వామి ఆలయాలకు శ్రావణ శోభ**

శ్రావణమాసంలో ఆంజనేయ స్వామి ఆలయాలకు శ్రావణ శోభ సంతరించుకుంటుంది. ఈ మాసంలో ఆంజనేయ స్వామికి అభిషేకాలు ఆకు పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా శ్రావణమాసం పురస్కరించుకొని ఆంజనేయస్వామి ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కూడా చేపడతారు. ఇలా ఎంతో ప్రాధాన్యత ఉన్న శ్రావణమాసంలో అందరికీ మేలు జరగాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆశిద్దాం.

# పంటకు ఇ- నమోదు తప్పనిసరి



రామాపురం మేజర్ న్యూస్ : మండలంలోని రైతులు సాగుచేసిన పంటను రైతు వివరాలను ఇ పంట యాప్‌లో నమోదు చేయాలని మండల వ్యవసాయ అధికారి వై నాగమణి అన్నారు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం రైతు సేవ కేంద్రం ఇన్చార్జిల విఆర్ఓల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 12 రెవిన్యూ గ్రామాలలో విఆర్ఓల సహకారంతో రైతు సేవ కేంద్రం ఇన్చార్జిల్లు ఫీల్డ్ లెవెల్ లో పంట సాగుచేసిన ప్రతి రైతు వివరాలు పంట వివరాలు ఈ పంట యాప్ లో నమోదు చేయాలని తెలిపారు మండలంలోని 12 రెవెన్యూ గ్రామాలలో 9 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తయినది ఈ గ్రామాలలో ముందుగా వీఆర్వో జాయింట్ ఎల్ పి నెంబర్ లో రైతు యొక్క విస్తీ ర్ణం వారిగా ఖాతా వారిగా వారి లాగిన్ లో అప్ లోడ్ చేయాలన్నారు ఈ పంట యాప్ గురించి విఆర్ఓలకు రైతు సేవా కేంద్రం ఇన్చార్జి లకు అవగాహన కల్పించారు ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ సిద్ధార్థ రాయల్ ఏ ఎస్ ఓ నాగార్జున ఏఈఓ కవిత రైతు సేవ కేంద్రం ఇన్చార్జీలు విఆర్వోలు పాల్గొన్నారు

# పట్టణ ప్రజల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యత : ఎమ్మెల్యే



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణ ప్రజల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యత నిస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమవారం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు నివాసం ఉండే వీధిలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా మని, వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల మదనపల్లి పట్టణ అభివృద్ధి కుంటుపడిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.ముందుగా శ్రీరామ రామాంజనేయులు ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి అల్పాహారం చేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు.అంతకుముందు సాయిచిత్ర గ్రూప్స్ థియేటర్స్ పరిసరాల్లో మొక్కలు నాటారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడం లక్ష్యంగా మొక్కలు నాటే మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రమీల,శ్రీరామ రామాంజనేయులు,రామకృష్ణ ఆచారి,జి.వి.నాయుడు, వేణు, పూలకుంట్ల హరిబాబు, మంజు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే సుధకు వినతి



కడప సిటి మేజర్ న్యూస్: జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ వర్గీకరణ వల్ల మాలలకు కలిగే నష్టాలను ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకుపోవాలని న్యాయ పోరాటం లో భాగస్వామ్యం కావాలని బద్వేల్ ఎమ్మెల్యే డా దాసరి సుద ను కోరారు ఈ సందర్బంగా పల్లెకొండు సంపత్ మాట్లాడుతూ వర్గీకరణ అనేది రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్రంలో ఉన్న యస్సీ ఉప కులాలు 56 ఉన్నాయన్నారు దేశవ్యాప్తంగా ఎస్సీ ఉప కులాలు 1126 ఉన్నాయని చెప్పారు వీటిని కేవలం రాజకీయ కుట్రతో విడదీయాలనుకోవడం దారుణమని వాపోయారు వర్గీకరణ జరిగితే మాలలకు తీరని అన్యాయం జరుగుతుందని వాపోయారు యస్సీలకు వున్న 15 శాంతం రిజర్వేషన్ 11 శాంతం మాత్రమే అమలులో ఉందని ప్రస్తుతం జనాభా ప్రాతిపదికన యస్సీ రిజర్వేషన్ శాతాన్ని పెంచాల్సింది పోయి కుటిల రాజకీయం తో యస్సి ల మధ్య చిచ్చు పెట్టడనికి ఈ తీర్పు ఇచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు . ప్రతి నియోజకవర్గం లోని మాల మంత్రులు ఎమ్మెల్యేలు జాతి ప్రయోజనాలు కాపాడాలని కోరారు వర్గీకరణ ను అడ్డుకోవాలని కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో జై భీమ్ మాల మహాసేన ప్రతినిధులు శ్యాంసున్, పులిమి ప్రసాద్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు

# పీలేరు తాహాశిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన భీమేశ్వరరావు



పీలేరు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పీలేరు మండ˘లం తహాశిల్దార్ గా భీమేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సమయపాలన పాటిస్తూ చట్ట పరిధిలో ఎవరి విధులు వారు నిర్వర్తించాలని అలాగే ప్రజల సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరిస్తా మని ఆయన తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలను భూ సమస్యలను తక్షణమే పరిష్కరించే మార్గంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో



యర్రగుంట్ల మేజర్ న్యూస్ తాహసిల్దారు గా శోభన్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ తేజస్విని, భూరెవెన్యూ డిటి రమణారెడ్డి, ఆర్ఎ తరుణ్ లతోపాటు వీఆర్వో, వీఆర్ఎ లు నూతన తాహసిల్దార్ కు ఘన స్వాగతం పలికారు. మండల పరిధిలోని భూరెవెన్యూ రికార్డులను నూతన తహసిల్దార్ పరిశీలించారు భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత రెవెన్యూ సిబ్బంది కి ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ ఆక్రమణలు గురైన వ్యక్తులు తన దృష్టికి తీసుకువస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# పోరుమామిళ్ల తహసిల్దారుగా చంద్రశేఖర్ రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండల నూతన తహసి ల్దారుగా సోమవారం చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో వేంపల్లి తహసిల్దారుగా పనిచేస్తూ బదిలీపై పోరుమామిళ్ళకు వచ్చారు. అనంతరం ఈయన తన సిబ్బందితో సమావేశమై కలెక్టర్ ఆదేశాలను దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై రెవెన్యూ సిబ్బంది అలసత్వం వహించరాదన్నారు.

# తల్లిపాలు పిల్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మైలవరం భాకర పేట అంగన్వాడి సెంటర్ నందు తల్లిపాల వారో కార్య క్రమాలు పులివెందుల తెలంగాణ నిర్వహించడం జరిగిందని జమ్మల మడుగు సిడిపిఓ రాజేశ్వరి తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఎంహెచ్వో శాంతి కల మాట్లాడుతూ తల్లిపాలు పిల్లల వ్యాధిని నిరోధక శక్తిని పెంచుతుందని తెలియ జేశారు. అనంతరం సిడిపిఓ రాజేశ్వరి తల్లులతో గర్భవతులకు పౌష్టికాహార విలువ సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు గురుదేవి, రాములమ్మ, మరియమ్మ పోషకాహార చార్ట్ మెనూ వివరాలను పిల్లలకు , గర్భ వ తులు బాలింతలకు తెలియజేశారు. ఆరోగ్య శాఖ ఏఎన్ఎంలు గ్లోరీ ఏం జెల్, వెంకటసుబ్బమ్మ ఆరోగ్య సూచనలు, ముర్రుపాల ఆవశ్యకత, పౌష్టికా హార విలువలుతెలియజేశారు. మైలవరం సచివాలయ మహిళా కానిస్టేబుల్ మహాలక్ష్మి ఆరోగ్యశాఖ ఆశావర్కర్లు నరసమ్మ, లాలి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

# బాధ్యతగా భావించాలి



నందలూరు మేజర్ న్యూస్ రాజంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నందలూరు సెక్టార్ లో పాటూరు ఎస్టి కాలిని అంగన్వాడీ కేంద్రము యందు తల్లిపాలవారోత్స్వాలు నిర్వహించడం జరిగినది , ఈ కార్యకరమము లో సెక్టార్ సూపర్వైసర్ పి .నాగలక్ష్మి తెలియచేస్తు మురుపాలు పట్టించడం భారం అనుకోవద్దు .పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు పట్టించాలి ఆరు నెలలు వరుకు తల్లిపాలు మాత్రమే తాపించాలి తల్లికి అన్నిరకాల ఆహారం పెట్టాలి .ఆరు నెలల తరువాత పిల్లలకి తల్లి పాలతో పాటి అదనపు ఆహారం అందించాలి ,బిడ్డకి 2 సంవత్సరాల పాటు తల్లిపాలు పట్టించాలి ముర్రు పాలు బిడ్డకి అమృతం వంటివి, తల్లిపాల ఆవ్శ్యకతను తెలియచేయడానికి ఏటా తల్లిపాల వారోత్సవాలు ఆగస్ట్ మొదటి వారం లో నిర్వహిస్తాము ,అంగన్వాడీ కేంద్రములో గర్భిణీలు బాలింతలకి స్థానిక వైద్య సిబ్బంది తల్లిపాల విసిస్టతను తెలియజేస్తూ ర్యాలీ అవగాహన సదసులును నిర్వహించడం జరుగుతుంది అని తెలియచేయడం అయినది . ఈ కార్యకరమం లో సూపర్వైసర్ .పి నాగలక్ష్మి . నందలూరు సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు బాలింతలు ఆషా వర్కర్స్ పాల్గొనడం జరిగినది.

# రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం

పీలేరు మేజర్ న్యూస్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు సాధ్యమని ఆయన సారథ్యంలో కొత్త ప్రాజెక్టులు, కొత్త పరిశ్రమలు రానున్నాయని రైతులు ఆర్థిక అభివృద్ధి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రానున్నాయని ప్రముఖ పారిశ్రామికవేత టిడిపి సీనియర్ నాయకులు షేక్ అతిక షఫీ సాహెబ్ శుక్రవారం తెలిపారు. బాధ్యతలు చేపట్టి 50 రోజులు కావస్తున్నది. రెండు నెలలలో ఒక్కొక్కరికి 11,000 ఇచ్చారని మరి కొంతమంది వికలాంగులకు పదివేలు ఇచ్చారని ఈ మేరకు వచ్చే ఐదు సంవత్సరాలలో రెండు లక్షల 40 వేల నుండి రెండు లక్షల 50 వేల వరకు గత పాలనలో ఒకటిన్నర సెంటు ఇంటి జాగా ఇస్తే చంద్రబాబు నాయుడు మూడు సెంట్ల జాగాతో పాటు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేస్తానని ఇంతటి సహాయం దేశంలోని ఏ ముఖ్యమంత్రి చేయలేదని ఆయన తెలిపారు. శిధిలావస్థలో ఉన్న అమరావతి అభివృద్ధి కోసం 15 వేల కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించుకున్నారని. గతంలో చంద్రబాబు 14 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బియ్యం చక్కెర కిరోసిన్ పంపిణీ చేశారని. రంజాన్ సంక్రాంతి కానుక, పండుగలకు కానుకగా చక్కెర బియ్యం గోధుమపిండి నెయ్యి బెల్లం రాగి పిండి ఉచితంగా పంపిణీ చేశారని ఆహార పథకం కింద చెరువులలో కుంటలలో కూడిక పనులు చేయించారని కూలీల ఇండ్లలో గాదెల నిండా బియ్యం ఉండేదని అనావృష్టి వచ్చేటప్పుడు రైతులు తమ పశువులను కబేలాలకు తరలించకుండా పశు శిబిరాలను ఏర్పాటు చేసి వాటి నేతతో పాటు పాడి రైతులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసి ఆదుకున్నారని షఫీ తెలిపారు. పది సంవత్సరాల మునుపు అనంతపురం జిల్లా లో కియా కార్ల తయారీ ఫ్యాక్టరీని మంజూరు చేయించి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని మైనారిటీల సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని వచ్చే ఐదు సంవత్సరాల పాలనలో పేదరికం పూర్తిగా నిర్మూలిస్తారని ఇప్పటికే అందరి ముఖాలలో ఆనందం కనిపిస్తున్నదని రాష్ట్ర ప్రజలు ఆర్థిక వైద్య విద్య అభివృద్ధితోపాటు మరెన్నో విప్లవ విప్లవాత్మక మార్పులు చంద్రబాబు తెస్తారని అతిక షఫీ సాహెబ్ తెలిపారు.

# రాజంపేట రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన రామాంజనేయుడు



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట రూరల్ సీఐగా రామాంజనేయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ను కర్నూలు వీఆర్ నుంచి రాజం పేట రూరల్ సీఐగా కర్నూలు ఐజి పంపారు. ఇక్కడ పనిచేస్తున్న రవీంద్రనాథ్‌ను అన్న మయ్య జిల్లా విఆర్‌కు పంపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐ రామాంజనేయుడు మాట్లా డుతూ.. స్థానికులు, సిబ్బంది సహకారంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు తన వంతు న్యాయ సహకారం అందిస్తానన్నారు.

# ముఖ్యమంత్రి గారూ ! విఆర్ఏల సమస్యలను పరిష్కరించండి



అట్లూరు, మేజర్ న్యూస్: ఏపీ విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యల యాలలో గ్రామ సేవకులుగా పనిచేస్తున్నటువంటి విఆర్ఏల సమస్యలపై మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరారు వీఆర్ఏల సమస్యలపై వినతి పత్రాన్ని సీఎంకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలోని కీలక మైన రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్ఏ లను నాలుగవ తరగతి ఉద్యోగు లుగా పరిగణించి పేస్కేల్ వర్తింప చేయాలని పేర్కొన్నారు రెవెన్యూ వ్యవస్థ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు కూడా గ్రామాలలో వీఆర్ఏ లు పనిచేస్తు న్నారని రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలు దాదాపు 25 వేలు మంది ఉన్నారని వీఆర్ఏలలో దాదాపు అందరూ కూడా ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారని తెలిపారు చాలీచాలని వేతనంతో వీఆర్ఏలు 24 గంటలు గ్రామాలలో పనిచేస్తున్నారని వేతనాన్ని పెంచాలని, నామిని గా ఉన్న వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, విఆర్ఏలు, అటెండర్, వాచ్మెన్, డ్రైవర్ల ను వారి విద్యా అర్హతలను ప్రామాణికంగా తీసుకుని వీఆర్వోలుగా ప్రమోషన్ కల్పించాలన్నారు గత ప్రభుత్వం వీఆర్ఏలను ఏమాత్రం పట్టించుకోకోక పోవడంతో నిరాదరణకు గురైన వీఆర్ఏలను ప్రస్తుత ప్రభుత్వం రెవెన్యూ శాఖ లో విధానపరమైనటు వంటి నిర్ణయం తీసుకునేముందు వీఆర్ఏల సమస్య లను పరిగణలోకి తీసుకోవాలని సీఎంకు విజ్ఞప్తి చేయగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీఆర్ఏలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని విఆర్ఏల రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశం తెలిపారు.

# విధులను సక్రమంగా నిర్వర్తించండి

నూతన ఎమ్మార్వో రమాకుమారి



ముద్దనూరు మేజర్ న్యూస్ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ముద్ద నూరు తహసిల్దార్ రమాకుమారి తెలిపారు. ముద్దనూరు మండల నూతన తహసిల్దార్ గా సోమవారం ఆమె బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఇక్కడి తహసిల్దార్ కార్యాలయంలో విఆర్ఓల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. విధులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలను చేపడతామన్నారు.

# కమిషనర్ టీడీపీ నేతల మధ్య వాగ్వాదం



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మున్సిపల్ కార్యాలయం లో సోమవా రం ఉద్రిక్తత నెలకొంది.గత ప్రభుత్వంలో తొలగించిన 20 మంది మునిసిపల్ సిబ్బందిలో తొమ్మిది మందిని విధుల్లో పెట్టుకోవాలని ముక్కుమ్మడిగా టిడిపి నేతలు మున్సిపల్ కమిషనర్ ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కమిషనర్ రాంబాబు కు టీడీపీ నేతల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.ఇది తన పరిధిలో లేదని కలెక్టర్ ఆదేశిస్తే చేస్తామని కమిషనర్ వారికి సమాధానం ఇచ్చారు.దీనితో తృప్తి చెందని టీడీపీ నేతలు కమిషనర్ కు మధ్య వాగ్వాదం జరిగింది. దీనితో పోలీసుల రంగ ప్రవేశం చేసి టీడీపీ నేతలను సర్దిచెప్పి పంపివేసినారు.

# చర్చీ ఆస్తులను అమ్ముకోవడం బిషప్ ఐజాక్ వరప్రసాద్‌కు తగదు




కడప సిటి మేజర్ న్యూస్: చర్చీల ఆస్తులను కాపాడ వలసిన సిఎస్ ఐ రాయలసీమ దయాలిసిస్ బిషప్ ఐజాక్ వరప్రసాద్ లీజుల పేరుతో అమ్ముకొని సొమ్ము చేసుకోవడం తగదని రాయల సీమ ప్రజా సంఘాల జేఏసీ నేతలు అవ్వారు మల్లికార్జున, జెవి రమణ , సంగటి మనోహర్ లు అన్నారు సోమవారం స్థానిక కోటిరెడ్డి సర్కిల్ వద్ద సిఎస్ ఐ రాయల సీమ అధ్యక్ష మండలాలు, రాయలసీమ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రైస్తవ ఆస్తుల పరిరక్షణ కోసం నిరసన తెలిపారు ఈ వారు మాట్లాడుతూ లీజు సహజంగా 5 సంవత్సరాలు ఉంటుందని, వీలైతే మళ్లీ 5 ఏళ్లకు పొడిగింపు చేసుకోవచ్చన్నారు బిషప్ ఐజాక్ వరప్రసాద్ ఆ విధానాలను తుంగలో తొక్కి ఏకంగా 90 ఏళ్లకు లీజుకు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకుని కోట్ల రూపాయలు సొమ్ము చేసుకోవడం జరిగిందని ఆరోపించారు అనంతరం కమలాపురం పాస్టర్ ఐక్యత రావు, బండి రవికుమార్ లు మాట్లాడుతూ క్రైస్తవ ఆస్తులను అమ్మే హక్కు బిషప్ ఐజాక్ వరప్రసాద్ ఏమాత్రం లేదని వెంటనే ఆయన పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ పేద పిల్లలకు విద్య, వైద్యం, ఆరోగ్యాలకు సంబంధించిన పాఠశాలు, వైద్య శాలలను రాయలసీమ వ్యాప్తంగా అమ్ముకొన్నారని విమర్శించారు అమ్మిన స్థలాల పై విచారణ జరిపించి బిషప్ పై చర్యలు తీసుకోవాలని కోరారు జేఏసీ నాయకులు కారు ఆంజనేయులు, బందెల ఓబయ్య మాట్లాడుతూ చర్చీ స్థలాల్లో అక్రమ నిర్మా ణాలు చేపట్టారని వాటిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు లీజు పేరుతో ప్రయివేటు వ్యక్తులకు తన సొంత ఆస్తుల్లాగా అమ్ముకుని వ్యాపారం చేశాడని ధ్వజమెత్తారు బిషప్ ఆ పదవి నుంచి తొలగించాలని అన్నారు ఈ విషయంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్, కమీషనర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు అవసరమైతే సిఎం దృష్టికి కూడా తీసుకెళ్తామని చెప్పారు ఈ కార్యక్రమం లో లోక సత్తా పార్టీ నాయకులు శ్రీకృష్ణ దేవరాయలు, జనతాదళ్ ప్రతాప్ రెడ్డి, కైపు రామాంజనేయులు వివిధ మండలాలకు చెందిన పాస్టర్లు పాల్గొన్నారు

# హైస్కూల్ ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పిటిసి, వైస్ఎంపీపీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం కవలకుంట్ల జడ్పీ హైస్కూల్ ను పోరుమామిళ్ల మండల వైస్ ఎంపీపీలు సి భాష, రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రతి తరగతిగదిని తిరిగి పిల్లలతో మాట్లాడుతూ స్కూల్లో జరుగుతున్నటు వంటి ప్రతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వీరితోపాటు పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ ఓబయ్య తనిఖీ కార్యక్రమంలో పాల్గొని తగు సమాధానాలు ఇచ్చా రు. హాజరు పట్టికను పరిశీలించారు. ఇంకా పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వాళ్లకు తెలియజేస్తూ మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి వైస్ ఎంపీపీ కొన్ని సూచనలు చేశారు. ఆహారం రుచికరంగా ఉండడంతో వంట ఏజెన్సీ వారిని పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. అటు పిమ్మట కవలకుంట్ల హరిజనవాడ, కవలకుంట్ల ప్రాథ మిక పాఠశాలను కూడా సందర్శించారు. అక్కడ ఉన్న స్వీపర్ ను, వంట వారిని మార్పు చేస్తారన్న విషయం తెలుసుకొని ఎంఈఓ ద్వారా వాస్తవాన్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



రాజంపేట, మేజర్ న్యూస్ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల ఇచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరిం చేందుకు అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని రాజంపేట సబ్ కలెక్టర్ తెలిపారు. సోమవారం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయ సభ భవనంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ స్థాయి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా పరిష్కార వేదికలో అర్జీల ద్వారా వారి సమస్యలను విన్నవించుకోవాలని తెలిపారు.

# సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం



రాజంపేట, మేజర్ న్యూస్ పేట పట్టణం మున్సిపాలిటీ పరిధిలో గల రామ్ నగర్ నుండి ఎస్టి కాలనికి వెళ్లే దారి మార్గంలో చర్చి దగ్గర వున్న రోడ్డు మీద కొండ మీద నివాసం వుంటున్న ఇండ్ల నుండి వస్తున్న మురికి నీరుతో పాటు వర్షపు నీరు రోడ్డు మీదకు వచ్చి నిల్వ వుండడంతో మురికి నీరుగా మారి దుర్గంధం వ్యాపింపజేయడంతో ఆ మురిగినీరులోనే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మురికి నీరు వలన రోడ్డు పెద్ద గుంతకా ఏర్పడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని ప్రజలు జనసేన నేత యల్ల టూరు శ్రీనివాస రాజు దృష్టికి తీసుకు వచ్చారు. ఆయన వెంటనే స్పందించి సచివాలయం లో ఫిర్యాదు చేయమని తెలపగా వారు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించ లేదని సోమవారం యల్లటూరు శ్రీనివాస రాజు సూచన మేరకు జనసేన నాయకులు ,మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివ రామరాజు ,మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్,జనసేన పట్టణ నాయకులు పత్తి నారాయణ అక్కడికే వెళ్లి సమస్యలను తెలుకొని వారు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా ఈ సమస్యను గత ఎమ్మెల్యే తోపాటు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా అధికారులు సమస్య ను పరిష్కరించకపోతే స్థానికులతో కలిసి జనసేన నాయకులమైన మేమం దరం మున్సిపాలిటీ కార్యా లయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు గోగిగారి పూర్ణ ప్రసాద్, మలిశెట్టి మోహనకృష్ణ, సుదర్శన్ ,మోహన్ కుమార్, నాగరాజు, గణేష్ ,దశరథ ,సాయికుమార్, బాలాజీ ,పుల్లయ్య ,రోజా, లీలావతి ,జ్యోతి, కృష్ణమ్మ, వాణి, మంజుల, జయమ్మ ,సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభ్యున్నతికై పరితపించే వ్యక్తి జేసీబీ వేణు: ఎమ్మెల్యే



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : టిడిపి శ్రేణులకు మదనపల్లె పట్టణం లోని జెసిబి వేణు తన నివాసంలో ఆదివారం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు సోదర సమానుడు, తెలుగుదేశం పార్టీలో అలుపెరుగని శ్రామికుడు జెసిబి వేణు ఆతిథ్యాన్ని స్వీకరించడం మిక్కిలి ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో టిడిపి నాయకులు,కార్యకర్తలు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు జెసిబి వేణు ఎన్టీఆర్ కూడలి నుండి ఎమ్మెల్యేకి పూలవర్షం, బాణసంచాతో అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే జహా వేణు కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. నాయకులు, కార్యకర్త లతో కలిసి విందు భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కురవంక పసుపులేటి మోహన్,బెల్లె రెడ్డిప్రసాద్,బీదం గురు నాథ్ యాదవ్, చెండ్రాయుడు, చిప్పిలి రమణ, టి.శ్రీని వాసులు, పసుపులేటి వినోద్ కుమార్, బీజెపి రమణారెడ్డి,గంగారపు రామ్మూర్తి నాయుడు,తమ్మిశెట్టి రామకృష్ణ, బైగారి భారతి రాజా నాయుడు,మాజీ కౌన్సిలర్లు రాధమ్మ,పులి మహలక్ష్మి, బి.క్రిష్టప్ప,బండి అమర, నాగరాజ, షాకీర్ బాషా, జి.వి.నాయుడు, పసుపులేటి చంద్రశేఖర్ టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 6న మండల మీట్

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలో మంగళవారం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సంబంధిత ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ , జెడ్పిటిసి ఎంపిటిసీలు తోపాటు ఆయా శాఖల అధికారులు పాల్గొంటారని ఎంపీడీవో కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. తప్పక ఈ సమావేశానికి సమగ్ర సమాచారంతో హాజరుకావాలని వారు పేర్కొన్నారు.

## టిప్పర్ బోల్తా.. తప్పిన ముప్పు



తొండూరు ,మేజర్ న్యూస్ : కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటన తొండూరు మండలం ఇనగలూరు గ్రామ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పులివెందుల నుంచి ముద్దనూరు వైపు కంకరలోడ్‌తో వెళ్తున్న టిప్పర్ ఇనగలూరు గ్రామ సమీపంలో వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి. అదుపుతప్పి బోల్తాపడింది. వాహనంలో డ్రైవర్,క్లీనర్ మాత్రమే ఉండగా వారు సురక్షితంగా బయటపడ్డారు. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో డ్రైవర్ ఊపిరి పీల్చుకున్నారు.

## వికలాంగులకు ఇంటి స్థలాలు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలి

### ఆర్డిఓకు వినతిపత్రం సమర్పించిన వికలాంగులు



గోపవరం మేజర్‌న్యూస్: వికలాంగులకు ఇంటి స్థలాలు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలంటూ బద్వేలు ఆర్డీవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వినతిపత్రం ఇవ్వటంలో కొన్ని విషయాలు ప్రస్తావించడం జరిగినది. ఈరోజు బద్వేలు చుట్టుపక్కల ఉన్నటువంటి ప్రభుత్వ స్థలములు ఆక్రమణకు గురై కావడంతో పాటు అక్కడ వికలాంగులకు తీవ్రని అన్యాయం జరిగిందని గతంలో వైసిపి ప్రభుత్వంలో వికలాంగుల ఇంటి స్థలాలు జగనన్న కాలనీలలో మరింత అన్యాయం జరిగిన విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకోవడం జరిగింది ఈ క్రమంలో వికలాంగులు ఎక్కడైనా సమావేశం కావాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు ఈ క్రమంలో వికలాంగులకు ఎంపీ నిధుల కింద సభా భవనాన్ని కట్టించి ఇవ్వాలని కోరారు ఇంటి స్థలాలు లేని వికలాంగులు తల్లిదండ్రులపై ఆధారపడి జీవిస్తున్నారు. మాలాంటి వికలాంగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు అనేకమంది వికలాంగ మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి ఆవాసము ఉపాధి వంటి అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ఈ సందర్భంగా కోరారు ఆర్డిఓ వినతిపత్రం ఇచ్చిన వారిలో బద్వేల్ ఏరియా అధ్యక్షులు మడుగునూరు బాలరాజు , గౌరవ సలహాదారులు గంగనపల్లి మురళి, సంఘం నాయకులు రఫీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరు రూరల్ సీఐగా శివశంకర్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు రూరల్ సీఐగా నేడు బాధ్యతలు స్వీకరించిన జే శివశంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చిన తమకు తెలిపితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు ప్రశాంత జీవనానికి అలవాటు పడాలని, చట్ట వెతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పులివెందుల తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన నజీర్ అహ్మద్



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారుగా నజీర్ అహ్మద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఎన్ఫోర్స్మెంట్ డిటి గోవింద్ మోరే, ఆర్ఐ సుజిత్, సర్వేయర్ శివప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సి కొత్తపల్లి భూకబ్జాదారుల వద్ద ఉన్న భూములను రెవిన్యూ వారు స్వాధీనం చేసుకోవాలి



గోపవరం, మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం బద్వేలు మార్కెట్ యార్డ్ నుంచి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో పేద ప్రజలు ర్యాలీగా వచ్చి అనంతరం బద్వేల్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు అన్వేష్ వెంకటేష్ మాట్లాడుతూ బద్వేల్ మండల పరిధిలోని శ్రీ కొత్తపల్లి రెవెన్యూ పొలంలో కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూములు భూకబ్జాదారులు నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ సి కొత్తపల్లె రెవెన్యూ పొలంలో గత ఐదు నెలలుగా పేదలు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు వారందరికీ మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈనెల 2న గుడిసె వాసుల పైన దళిత మహిళలపై భూకబ్జాదారులైన టిడిపి నాయకులు రామచంద్రారెడ్డి భాస్కర్ రెడ్డి శివరాం రెడ్డి సుబ్బారెడ్డి తదితరులు భౌతిక దాడులకు పాల్పడ్డారు వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు వీఆర్వో జగదీష్ భూకబ్జాదాల సహకరిస్తూ సర్వేనెంబర్ 54-7 గత నెల జూలైలో నూతనంగా లెటర్ ను సృష్టించారు కాబట్టి రెవెన్యూ ఉన్నతాధికారులు సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని కోరారు. అసైన్డ్ చట్టాన్ని ఉల్లంఘించి దొంగ పాసుబుక్కులు పట్టాలు తయారు చేసుకొని ఆన్లైన్లో చేసుకున్నారు వాటన్నిటిని స్వాధీనపర్చుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మున్సిపల్ పట్టణానికి ఐదు కిలోమీటర్లు లోపు సాగు భూములకు ప్రభుత్వ భూములను ఇవ్వకూడదు అని జీవో ఉన్నది కాబట్టి ఆ జీవోను తక్షణం సి కొత్తపల్లి రెవెన్యూ పొలానికి అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం బద్వేల్ మండలం తాసిల్దారు ఉదయభాస్కర్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండలు నాయకులు ఇ.రమణ పి.రవిచంద్ర రామ్మోహన్ దుర్గమ్మ సుభద్ర స్వప్న సరస్వతి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన దామోదర్ రెడ్డి



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండల తాసిల్దారుగా సోమవారం బాధ్యతలు చేపట్టిన దామోదర్ రెడ్డి ముందుగా జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకున్నారు వీరికి దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని భూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణ జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలందిస్తా

### తహశిల్దార్ బాధ్యతలు తీసుకున్న వెంకటేశ్వర్లు



రాజుపాళెం,మేజర్ న్యూస్: రెవిన్యూ పరంగా రైతులు ప్రజలకు మెరుగైన సేవలందిస్తామని రాజుపాళెం తహశిల్దార్ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని తాహశిల్దార్ కార్యాలయంలో నూతన తాహశిల్దారుగా బాధ్యతలు చేపట్టారు.ప్రజలకు విద్యార్థులకు వారికి అవసరం ఉన్న సర్టిఫికెట్లు సకాలంలో అందిస్తామన్నారు.రైతుల సమస్యలను కూడా సత్వర పరిష్కారం చేస్తామన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండలం తాహశిల్దార్ గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. గతంలో కడప జిల్లా ముద్దనూరు మండలంలో కూడా తాహశిల్దారుగా పనిచేశారు.బాధ్యతలు తీసుకున్న తాహశిల్దార్ వెంకటేశ్వర్లకు డిప్యూటీ తహశిల్దార్ జె.మనోహర్ రెడ్డి మండల రెవెన్యూఇన్ స్పెక్టర్ జె.అశోక్ కుమార్ గ్రామ రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## తల్లిపాల వారోత్సవ కార్యక్రమం



తొండూరు , మేజర్ న్యూస్ : అమృత తుల్యమైన తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ఏటా ఆగస్టు ఒకటి నుంచి ఏడవ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అంగన్వాడి సూపర్వైజర్ రవణమ్మ పేర్కొన్నారు. సోమవారం తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు అంగన్వాడి-2 కేంద్రంలో సూపర్వైజర్ రవణమ్మ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆమే ఆవిష్కరించారు. నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని రవణమ్మ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త వి శివనాగలక్ష్మి సచివాలయం గ్రామ పోలిస్ సి సురేఖ ఏఎన్ఎం గౌరీ ఆశ వర్కర్లు టి రమాదేవి వరలక్ష్మి ఆయా వై పద్మావతి గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## స్వామివారి సేవా కార్యక్రమాలకు సహకరించండి



చక్రాయపేట, మేజర్‌న్యూస్ : చక్రాయపేట మండలం గండి పుణ్యక్షేత్రంలో కొలువైన కోదండరామస్వామి దేవస్థానం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం కోదాడ రామస్వామి సంబంధించినదని అక్కడ అంగళ్లు ఉండకూడదు శ్రావణ మాసంలో స్వామివారి సేవ కోసమే అన్నదానానికి భజనలకు ఏర్పాటు చేసుకోవాలని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని బిజెపి నాయకులు గండి క్షేత్రం ఏవో కు వినతి పత్రం అందించారు. బిజెపి సీనియర్ నాయకులు నేషనల్ బిజెపి కౌన్సిల్ నెంబర్ కే రామచంద్ర రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ సుమన్ మహిళా మోర్చా నాయకురాలు పి.విజయలక్ష్మి సీనియర్ బిజెపి నాయకులు లక్ష్మీ రెడ్డి వేంపల్లి మండలాధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి బీజేవైఎం కడప జిల్లా వైస్‌ప్రెసిడెంట్ అసిస్టెంట్ సోము దశరథరాయలు తదితరులు పాల్గొన్నారు

## వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పాత మార్కెట్ వైఎస్ జయమ్మ కాంప్లెక్స్ లో వైఎస్ఆర్సీపీ నాయకులు కొంగనపల్లి రవికుమార్ సాయి జోషిక క్లాత్ స్టార్ ను మునిసిపల్ ఇన్చార్జి శ్రీ వైఎస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ డా.వరప్రసాద్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన వస్త్రాలను విక్రయించి వ్యాపారం అభివృద్ధి చెందే విధంగా చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి,వైసిపి నాయకులు హరి పాల్గొన్నారు.

## స్కీమ్ వర్కర్ల సంక్షేమానికి కృషి చేయాలి

### స్వచ్ఛంధ సేవకులు ఆశ వర్కర్లు అంగన్వాడీలపై రాజకీయ వేధింపులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు




రాయచోటి, మేజర్ న్యూస్: స్కీమ్ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న ఉద్యోగులను టిడిపి ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న మెటీరియల్స్ సరైన మోతాదులో సరఫరా చేయలేదన్నారు. గాలివీడు ప్రాజెక్టు సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి గత డిసెంబరు నెల నుంచి కంది పప్పు సరఫరా చేయలేదన్నారు. ఈ విధంగా చేస్తే ఏ విధంగా వండి పెట్టాలని ప్రశ్నించారు. ఆశ వర్కర్లు స్వచ్ఛంధ సేవకులు అని బాలింతలకు, గర్భవతులకు, చిన్న పిల్లలకు వారు చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. ఆశ వర్కర్లు సాయంత్రం వరకు సచివాలయాల్లో పనిచేయాలని, ఎఎన్ఎం చెప్పినట్లు వినాలి లేకపోతే వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం స్కీమ్ వర్కర్లను వేధింపులకు గురి చేయడంతో గద్దె దింపడం జరిగిందన్నారు. ఆ ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వం కూడా చేస్తే ఈ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తల జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వరీ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలపై రాజకీయ వేధింపులు ఎక్కువ అయ్యాయన్నారు. గత ప్రభుత్వం హయంలో అంగన్వాడీ కార్యకర్తలు 42 రోజులు సమస్యల సాధనకై ధర్నాలు చేస్తే పట్టించుకోకపోవడంతో తగిన గుణపాఠం చెప్పామన్నారు. ఇటీవల కాలంలో సంబేపల్లె ముండలంలో ఆశ కార్యకర్త నాగరత్న రాజకీయ నాయకులు వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆమె తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్కీమ్ వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపేటట్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఆశ కార్యకర్తలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యత తో పని చేయాలి

### ఎంపిడిఓ శ్రీకాంత్ రెడ్డి



వేముల మేజర్న్యూస్: ప్రతి ఒక్కరూ బాధ్యత తో కలసి పని చేయాలని,తప్పకుండా సిబ్బంది సమయపాలన పాటించాలని వేముల మండలం ఎంపిడిఓ బీరం శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం మధ్యాహ్నం వేముల మండలం లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఉన్నటువంటి సభా భవనం నందు మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, వెలుగు, ఉపాధి సిబ్బంది తో ఎంపిడిఓ బీరం శ్రీకాంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలం లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని సిబ్బంది కలిసి పని చేయాలని చూశించారు.అవినీతికి తావు లేకుండా సిబ్బంది విధులు నిర్వర్తించాలని,పెన్షన్ పంపిణీ కానీ వేరే ఏదైనా సంక్షేమ పథకాలు అమలు విశయం లో నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.అర్హులైన వారికి కచ్చితంగా సంక్షేమ పథకాలు అందలన్నారు.అంతే కాకుండా గ్రామల్లో త్రాగు నీటి సదుపాయం,డ్రైనేజీ పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.అంగన్వాడి,హార్టికల్చర్, ఉపాధి పథకాల అమలు పై నిర్లక్షం చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.వేముల మండలం ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని సిబ్బంది కి సూచించారు.

## జాతీయ మానసిక ఆరోగ్య అవగాహన వారోత్సవాలు




కడప, మేజర్న్యూస్: ఆగష్టు 6న మానసిక ఆరోగ్య అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రజాలందరూ మానసిక ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మానసిక వైద్య నిపుణురాలు డా. కవితా ప్రసన్న తెలిపారు. ప్రొద్దుటూరు జిల్లా వైద్యశాలలో సోమవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. మానసిక వైద్య నిపుణురాలు డాక్టర్ కవితా ప్రసన్న మాట్లాడుతూ మానసికంగా ఇబ్బంది పడేవారిని గుర్తించి ఎప్పటికప్పుడు వారి అరోగ్య పరిస్థితులు గమనిస్తూ వారిని మానసిక వైద్యులు దగ్గర చికిత్స చేయించాలన్నారు. ఒక వ్యక్తి తనలో తాను మాట్లాడుతూ, ఏకాగ్రతలో ఆక స్మిక మార్పులు, స్పష్టంగా ఆలోచించడంలోను మరియు రోజూ వారి కార్య కలాపాలు చేయడం లో ఇబ్బంది,పునరాలోచనలు మరియు అహేతుక మైన ఆలోచనలు, కోపం,భయం,బాధ,విచారం మొదలగు భావాలు నిరంతరం గా ఉండుట ఎవరితోనూ కలవకపోవడం, మొబైల్ చూడటం వలన పిల్లలలో వచ్చే శారీరక, మానసిక రుగ్మతల గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లినికల్ సైకాలజిస్ట్ రాధిక సైక్రియాట్రిక్ సోషల్ వర్కర్స్ పి. భాస్కర్, సుమన్ బాబు లు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రానికి పూర్వ వైభవం తేవడానికి కలెక్టర్లు కృషి చేయాలి

మొదటిపేజీ తరువాయి

ఉండాలన్నారు. ఉచిత ఇసుక పాలసీ, హౌసింగ్ ల మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సులభతర వ్యాపారం చేయడంలో రాష్ట్రం మొదటి ర్యాంకు సాధించాలని దిశా నిర్దేశం చేశారు. పి పి పికి రాష్ట్ర సచివాలయంలో ప్రత్యే కంగా ఒక వింగ్ ను ఏర్పాటు చేస్తామని, దీనివల్ల రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చునని. పిపి పిని రహదారులు మరియు భవనాలు పంచాయతీ రాజ్ వంటి ఎన్నో శాఖలకు అనుసంధానం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధిం చవచ్చు అన్నారు. ఆంధ్రప్రదేశ్లోని యువతను దృష్టిలో పెట్టుకుని ఐటి రం గంలో అవకాశాలు సృష్టించాలన్నారు. పర్యాటకం ద్వారా భవిష్యత్తులో ఎన్నో ఉద్యోగాలు సృష్టించవచ్చని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి చేసిన దిశ నిర్దేశం మేరకు జిల్లా అధికారులందరూ కార్యాచరణ ను రూపొందించుకొని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను విజయవం తంగా పూర్తి చేయాలన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయండి

### ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్




బ్రహ్మంగారిమఠం, మేజర్న్యూస్ : ఈనెల 7, 8 తేదీలలో కడప నగరంలో నిర్వహించనున్న ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్లీనరీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి గండి సునీల్ కుమార్, నగర కార్యదర్శి సోమిరెడ్డిపల్లె మనోజ్ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక ప్రకాష్ నగర్ ఎస్.సీ బాలుర కళాశాల హాస్టల్ లో విద్యార్థులతో కలిసి జిల్లా ప్లీనరీ సమావేశం కరపత్రాలు వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థలలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ నెంబర్ 117, 77 లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మూసివేసిన సంక్షేమ హాస్టల్స్ ని వెంటనే తిరిగి ప్రారంభిం చాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని తిరిగి ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నగర నాయకులు వినోద్, మల్లికార్జున, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడప నగరంలో అదనపు కమిషనర్ రాజేష్ చంద్రం మార్నింగ్ విజిట్

మొదటిపేజీ తరువాయి



పలు మరమ్మతులను తక్షణమే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అందుకు కావలసినటువంటి ఎక్విప్మెంట్స్ త్వరగా సమకూర్చుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీ రింగ్ బాగా అధికారులకు ఆదేశించారు. మున్సిపల్ ఆఫీస్ పక్కన నిర్మిస్తున్నటువంటి అన్నా క్యాంటీన్ యొక్క పనులను పరిశీలిస్తూ నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేయాలని ఎక్కడ కూడా ఎటువంటి లోపాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనులందు ఎటువంటి నిర్లక్ష్య వైఖరి ఉండకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగా అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఆదేశించిన సమయానికి అన్న క్యాంటీన్లు అన్నీ కూడా నాణ్యత లోపాలు లేకుండా పనులను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు సూచించారు.

## వేముల మండలం నూతన తహశీల్దార్ గా ఇందిరా రాణి



వేముల మేజర్ న్యూస్: వేముల మండలం నూతన తహ శీల్దార్గా యం.ఇందిరా రాణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె వైఎస్ఆర్ జిల్లా లో విధులు నిర్వహిస్తూ ఎన్నికల బదిలీల్లో భా గంగా అనంతపురం జిల్లా కి వెళ్లా రు. అనంతరం ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా వేముల మండలం కి వచ్చారు.సోమవారం ఆమె వేముల తహశీల్దార్ కార్యాల యం లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా తహశీ ల్దార్ యం.ఇందిరా రాణి మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యల వేదికలో రైతు లు, ప్రజల నుండి వచ్చే వినతులు, ఫిర్యాదులను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వేముల మండలం లో మండల రైతులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు అందరికీ అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ తహశీ ల్దార్ను మర్యాద పూర్వకంగా కలిశారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతున్న
సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# ఈ క్రాప్ నమోదు తప్పనిసరి

## ఏడిఏ నరసింహారెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : రైతుల పండించిన ప్రతి పంటకు ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఏడిఏ నరసింహారెడ్డి తెలిపారు సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి. నరసింహారెడ్డి కమలాపురం లో ఖరీఫ్ -2024 ఈక్రాప్ నమోదు పక్రియను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 3 వ తేదీ నుంచి ఈ క్రాప్ నమోదు ప్రారంభం అయినది తెలిపారు.ప్రస్తుతం కమలాపురం మండలం నందు ఖరీఫ్ సీజన్లో మినుము 1013 హెక్టర్స్ లో , వేరుశనగ 148 హెక్టర్స్ లో , కొర్ర 4,పత్తి 22 హెక్టర్స్ లొ, వరి 226 హెక్టర్స్ లో పంటలను సాగు చేయడం జరిగినదన్నారు .ఈ ఖరీఫ్ సీజన్ నందు పంట వేసిన ప్రతి రైతు మీ పరిధిలోని రైతు సేవ కేంద్రంను సంప్రదించి ఈక్రాప్ నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు ఈ క్రాప్ నమోదు చేసుకోవడం వలన రైతులకు పంటల బీమా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ పంట రుణాలు,కనీస మద్దతుధరకు పంట కొనుగోళ్ల,అనేక పథకాలను ఈక్రాప్ అనుసంధానం చేయడం వలన రైతులు తప్పనిసరిగా వేసిన పైరు ను ఈక్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ క్రాప్ చేసుకున్న తర్వాత రైతులు ఈ కేవైసీ కూడా చేసుకుంటేనే ఈ క్రాప్ నమోదు పూర్తి అవుతుంది అని తెలిపారు అలాగే కొత్తగా సాగు చేసిన ఉద్యాన పంటలను కూడా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. .కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏం సరస్వతి , వ్యవసాయ విస్తరణ అధికారి పి. దస్తగిరి గ్రామ వ్యవసాయ సహాయకులు లాలిత్య రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దోమల వలన సర్వ రోగాలు వ్యాపిస్తాయి

## డాక్టర్ పి.కావ్య మాధురి



చాపాడు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ యన్ . ఒబాయపల్లె గ్రామంలో ప్రజలకు ఆరోగ్యంపై డాక్టర్ పి. కావ్య మాధురి అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా డాక్టర్ పి.కావ్య మాధురి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలతో మమేకమై ఈ కాలం వర్షాకాలం కాబట్టి ఎక్కడ పడితే అక్కడ నీరు నిల్వ ఉంటుందని, ఆ నీటిలో దోమలు గుడ్లు పెట్టి లార్వాగా తయారై ప్యూపా దశకు వచ్చి చివరగా దోమగా వచ్చి ప్రజలకు దోమకాటు వేస్తుందని అప్పుడు మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాధి లాంటి జబ్బులు వస్తాయని అన్నారు. ఇలా రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని, కాచి చల్లార్చిన నీటినే తాగలని, తాజాగా ఉండే ఆహారం తినాలని ఆమె ప్రజలకు తెలియజేశారు.ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు గురించి బాలింతలకు, గర్భిణీ మహిళలకు తెలియజేశారు. ఎవరికైనా ఆరోగ్య పరంగా సమస్యలు వస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకొని చికిత్సలు పొందాలన్నారు. గ్రామంలో ఎవరికైనా స్వర్శ లేని మచ్చలు ఉంటే అవి కుష్టు వ్యాధి కావచ్చని, కాబట్టి అలాంటివి ఉంటే వెంటనే ఆశా కార్యకర్తకు గానీ వైద్య సిబ్బదికి గానీ తెలిపి, తర్వాత డాక్టర్ గారితో నిర్ధారించుకోవాలన్నారు. గ్రామంలో అన్ని గృహాలలో లార్వ,ఫీవర్ సర్వేలను చేపించామన్నారు. గ్రామంలో ఎక్కడ కూడా లార్వాలు లేవన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, హెల్త్ సూపర్ వైజర్ బాబురెడ్డి, ఏఎన్ యం సుజాత, ఆశా కార్యకర్తలు పోతులూరమ్మ,ఓబులమ్మ, అంగన్వాడీ కార్యకర్త రేణుకా ప్రజలు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ యాప్ పైన శిక్షణ కార్యక్రమం



కమలాపురం మేజర్ న్యూస్ : ఈ క్రాప్ చేసే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వివరించాలని ఏటిఏ నరసింహారెడ్డి తెలిపారు సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకులు, కార్యాలయం నందు మధ్యాహ్నం కమలాపురం వ్యవసాయ డివిజన్ పరిధిలోని వల్లూరు కమలాపురం వీరపునాయన పల్లె మండలాలలోని రైతు సేవా కేంద్రాల ఇన్చార్జి లకు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవి నరసింహారెడ్డి ప్రస్తుత పంటల పైన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి మినుము పంటలకు ఆశించు తెగుళ్లు మరియు వాటి నివారణ చర్యల గురించి తెలియజేశారు. అలాగే ఈ పంట యాప్ పైన గ్రామ వ్యవసాయ సహాయకుడు మరియు ఈ పంట యాప్ టెక్నికల్ పర్సన్ జి. వెంకటేష్ ఈ పంట యాప్ పైన శిక్షణ ఇవ్వడం జరిగింది అని తెలిపారు. యాప్ పనితీరు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఎం సరస్వతి, ఎంపీ శ్యాంబాబు, సంతోషిని, రవికుమార్ రెడ్డి , వ్యవసాయ విస్తరణ అధికారి పీ దస్తగిరి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొనడం జరిగినది.

# ఇనగలూరులో ఇరు వర్గాల ఘర్షణ

తొండూరు మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో ఆదివారం రాత్రి ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది్ని కదిరి దస్తగిరి రెడ్డి కి కదిరి నాగేశ్వర రెడ్డి అప్పు ఉండగా డబ్బులు అడగడంతో మాట మాట పెరిగి ఘర్షణకు దారితీసింది్ని దీంతో ఇరువురు కుటుంబ సభ్యులతో పాటు మరికొందరు గోడవ పడ్డార్ను ఈ దాడిలో గ్రామానికి చెందిన కదిరి రామచంద్రారెడ్డి తో మరొకరికి చిన్నపాటి గాయాలయ్యాయ్ను వారిని 108 వాహనంలో పులివెందుల ఏరియా ఆసుపత్రికి తరలించార్ను సమాచారం తెలిసిన సిఐ బాల మద్దిలేటి ఎస్సై లక్ష్మీనారాయణ సిబ్బంది తో హుటాహుటిన ఇనగలూరు గ్రామానికి చేరుకోని అల్లర్లు సృష్టిస్తున్న అల్లరి ముఖాలను చెదర కోట్టడంతో అల్లరి ముఖాలు పరారయ్యార్ను ఈ ఘర్షణకు సంబంధించి ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపార్ను

# శెట్టిగుంటలో తల్లిపాల వారోత్సవాలు




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు మండలంలోని సెట్టిగుంట సెక్టార్లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌభాగ్యమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సూపర్వైజర్ ఎం గుణవతి, యశోద ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంతో సమానమని తప్పక బిడ్డలకు తన పాలను ఇవ్వాలని వారు సూచించారు. అదేవిధంగా పోత పాలవల్ల ఎన్నో అనారోగ్యాలు ఎదరవచ్చని తప్పక ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలే అమృతంగా భావించి తల్లిపాలును ఇవ్వాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జీవో నంబర్ 117 రద్దు చేయాలి

## పిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్ : పేద మధ్యతరగతి విద్యార్థులను ప్రభుత్వ విద్యకు దూరం చేసిన జీవో నెంబర్ 117 రద్దు చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కడప నగరం రవీంద్ర నగరలోని పద్మశ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీలో ఆగస్టు 29, 30 తేదీలలో కడప లో జరుగు పి ఎస్ యు మూడో జిల్లా ప్లినరి జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలో మూడు నాలుగు ఐదు తరగతి చదువుతున్న విద్యార్థులను ఐదు కిలోమీటర్ల పరిధిలోని హైస్కూల్లో విలీనం చేయడం వల్ల గ్రామంలోని పేద విద్యార్థుల ప్రభుత్వ విద్యకు దూరమయ్యారని అన్నారు . పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్యా అందించే విధంగా జీవో నెంబర్ 117 రద్దుచేసి మూతబడిన పాఠశాలలను తిరిగి ప్రారంభించాలని కూటమి ప్రభుత్వంను కోరారు.అలాగే ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతూ ఉన్న హాస్టల్ విద్యార్థులకు 5 నెలలుగా పెండింగ్లో ఉన్న మిస్ ఛార్జీలు విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్చార్జిలో 2000 వరకు పెంచాలని డిమాండ్ చేశారు. డిగ్రీలో ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి, ఇంజనీరింగ్ విద్యలో బి బి ఏ బి సి ఎ కోర్సులను ప్రవేశపెట్టాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు . ఇప్పటికే డిగ్రీలో మేజర్, మైనర్ సబ్జెక్టు విధానంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో విద్యార్థుల సంఖ్య తగ్గి మూతపడే స్థాయికి చేరుకున్నయని తెలిపారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ విద్య అందాలంటే విద్యారంగంలో తీస్తున్న కొత్త కొత్త జీవోలను పక్కన పెట్టి అడ్మిషన్ల ప్రక్రియలో పాత పద్ధతిని అమలు చేయాలని అన్నారు . లేకపోతే ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై ఆందోళనలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు రామ్‌చరణ్,అనిల్, హరేష్ కుమార్,విద్యార్థులు యుగేంద్ర రెడ్డి, నరసింహులు, నాసిర్,మహమ్మద్ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ బలోపేతమే నా లక్ష్యం

## యనమల భాస్కర్ రావు



ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్: క్రియాశీల సభ్యత్వం నమోదు ప్రక్రియలో భాగంగా 1000 సభ్యత్వాలను చేసి పార్టీ కి తన చిత్తశుద్ధి నీ చాటుకున్నారు యనమల భాస్కరరావు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ఇచ్చిన మాటకు కట్టుబడి రైల్వే కోడూరు లో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని రైల్వే కోడూరు జనసేన నియోజకవర్గ నాయకులు యనమల భాస్కరరావు పేర్కొన్నారు నియోజకవర్గంలో జోరుగా సభ్యత్వాలు కొనసాగుతున్నాయని జనసేన అభిమానులు కార్యకర్తలు అంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యనమల భాస్కరరావు రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకు పిలుపునిచ్చారు పార్టీ కార్యకలాపాలలో మీ పాత్ర ఏంటిని ప్రశ్నించగా అధినాయకుడు పవన్ కళ్యాణ్ కి నేను ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి పార్టీ బలోపేతమే నా ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు మీరు ఎటువంటి పదవులు ఆశిస్తున్నారు అని ప్రశ్నించగా అధినాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయిస్తారు అని తెలియజేశారు రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలకి మంచి రోజులు రాబోతున్నాయి అని రెండు తెలుగు రాష్ట్రాలకి ఈగవర్నెన్స్ కి సి ఓ ఈ ఉన్న నేను నా అత్యున్నత ఉద్యోగానికి రాజీనామా చేసి అన్ని వదులుకొని పవన్ కళ్యాణ్ గారి తో కలిసి పని చేయడానికి వచ్చినోడిని ,, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,చేగువేరా ,పవన్ కళ్యాణ్ లాంటి ఎందరో గొప్పోలనే అవమానించిన సమాజం ఇది అంత త్వరగా మారదు అన్నింటికీ కాలమే సమాధానం చెప్పే రోజు ఒక్కటీ వస్తుంది ఆశతో వచ్చినోడికి ఆశయం తో వచ్చినివాడుకి చాలా తేడా వుంటుంది నేను ఆశయం తో వచ్చినోడిని నా శక్తి మేర ప్రజలకి సేవ చేయడానికి నేను సిద్ధం గా ఉన్నాను పత్రిక విలేకరి కి తెలియజేసారు